# సింగిల్ పేజీ కథలు

రాజమండ్రి స్టేషన్‌లో రైలు ఆ[గి]ంది. గబగబా రఘురామ్ ఎక్కి డోర్‌కి దగ్గరగా వున్న సీటులో కూర్చున్నాడు. అయన వెనకాలే వచ్చిన రావు సామాను ఎక్కువ వుండడంతో హైరానా పడిపోతూ సూట్‌కేసులు కొన్ని తల[క్రి]ందులుగా, కొన్ని కాళ్ళకి అడ్డుగా పెట్టేస్తున్నాడు. రఘురామ్

## మే ఐ హెల్ప్ యూ

అయన్ని "మే ఐ హెల్ప్ యూ?" అనడిగి సామాను సర్దడంలో సహాయపడ్డాడు.

ఇంతలో పరుగులాంటి నడకతో వచ్చి రైలెక్కిన సోమయ్య భుజాన వేళ్ళాడుతున్న ఖాకీరంగు సంచిని కిందపెట్టి ఎక్కడైనా సీటు ఖాళీ వుందేమో అని పరిసరాల చూసి,

''కాస్త జరగండి బాబూ, అనపర్తిలో దిగిపోతాను. కాలు బెణికినట్టుంది నెప్పెడతోంది'' అన్నాడు.

రావు, రఘురామ్‌లు వినపడనట్టు కూర్చున్నారు. రైలు కదిలింది. సోమయ్య కాలునెప్పి భరించలేక అక్కడే కింద చతికిలపడి కూచున్నాడు. ముతక పంచెమీద చా[ర]ల చొక్కా వేసుకుని, భుజం మీద గళ్ళ తు[వ్వా]లుతో వున్న అతనివైపు ఒకసారి పరిశీలనగా చూసి రఘురామ్ ముఖం చిట్లించుకున్నాడు. అతని [ఎదు]టి సీటులో కూర్చున్న ఒక పదేళ్ళ పిల్లవాడు [వా]టర్ బాటిల్ మూతరాక అవస్థపడుతుంటే రఘురామ్ "మే ఐ హెల్ప్ యూ'' అనడిగి వాటర్ [బా]టిల్ ఓపెన్ చేసి యిచ్చాడు.

''మీరందరికీ భలే హెల్ప్ చేస్తుంటారం[డీ], మీ స్వభావం నాకు చాలా బాగా నచ్చింది. ఎక్క[డి]కెళ్తున్నారు? ఏం చేస్తుంటారు?'' అనడిగాడు [రా]వు.

''మేము ఢిల్లీలో వుంటానండి. ఆఫీస్ [ప]ని మీద హైదరాబాద్ వచ్చాను. అక్కడి నుంచి విజ[య]వాడ వెళ్ళి మా పేరెంట్స్‌ని చూసి, అక్కడి నుం[చి] మా అత్తగార్ని చూడ్డానికి రాజమండ్రి వచ్చాను. ఎలాగూ యింత దూరం వచ్చాను కదాని అనపర్తిలో నా ఫ్రెండ్ వుంటే వెళ్తున్నాను'' అన్నాడు రఘురామ్.

''ఓహో..అలాగా..మీ మాటలు వింటుంటే చాలా ఆనందం కల్గుతోందండి. ఈరోజుల్లో ఎవరండీ పెద్దవాళ్ళని గౌరవించేది? స్నేహానికి విలువిచ్చేది?'' ఇలా మొదలైన వాళ్ళ సంభాషణలో నేటి



రాజకీయాలు, మత కలహాలూ, విద్యార్థుల, వృద్ధుల సమస్యలు, పెరుగుతున్న ధరలు... ఎన్నెన్నో విషయాలు దొర్లిపోయాయి.

వీళ్ళ సంభాషణ వింటున్న సోమయ్య 'చాలా పెద్ద చదువులు చదివిన పెద్ద ఆఫీసర్లలా వున్నారు. ఛా.. నేను..వారి పక్కన కూచోవాలనుకోవడం ఏమిటి?' అనుకున్నాడు.

టికెట్ కలెక్టర్ వచ్చాడు. సోమయ్యని చూసి ''ఏం సోమయ్యా బావున్నావా? ముసలాళ్ళంతా బావున్నారా? ఈసారి ఏం తీసుకెళ్ళి యిచ్చావ్? తాపేశ్వరం కాజాలా?'' అన్నాడు నవ్వుతూ.

''కాదండి. మామిడి తాండ్ర, జీళ్ళు, కూరలండి'' సిగ్గుపడ్తూ, మొహమాటంగా చెప్పాడు సోమయ్య.

టి.సి., రావు టికెట్ చె[క్ చేసి] రఘురామ్‌ని అడిగాడు. రఘురా[మ్] షర్ట్ జేబులో చూశాడు. లేదు. గబ గబా పర్స్‌లో, పాంట్ జేబులో, బ్రీఫ్‌కేస్‌లో వెతికాడు. అతన్ని గమనిస్తున్న టి.సి.

''ఏంటి సార్? ఇంతాలస్యం? కొన్నారా? ఫైన్ కడ్తారా? ఈ గంటా, గంటన్నర ప్రయాణాల్లో ఇదే ప్రాబ్లమ్. కొనకుండా ఎక్కేస్తారు'' అన్నాడు విసుగ్గా.

సోమయ్య లేచి నిలబడి ''అందేటయ్యా అలా గంటారు? ఆ బాబుని చూస్తే అలాగన్పిస్తున్నాడా?'' అని ''సారూ, ఇదేనేటండి మీ టిక్కెట్టు నా చెప్పు కింద వుందండి'' అంటూ రఘురామ్ చేతికొక టికెట్ యిచ్చాడు.

''థాంక్యూ'' అంటూ రఘురామ్ ఆ టికెట్ తీసుకుని టి.సి.కిచ్చాడు.

టి.సి. దాన్ని చెక్‌చేసి యిచ్చి, మిగతా అందర్నీ అడిగి వెళ్ళిపోతుంటే సోమయ్య ''అయ్యా నన్నడగరేంటి? రండి..యిదిగో'' అని జేబులో చెయ్యి పెట్టుకోబోయేంతలో,

''వుండనీ. నువ్వెక్కడికి పోతావ్'' అంటూ రైలాగడంతో గబగబా దిగి పక్కపెట్టెలోకెళ్ళిపోయాడు టి.సి.

సోమయ్య, రావు రఘురామ్‌లిద్దరితో 'దండాలు బాబూ' అని చెప్పి వెళ్ళిపోయాడు. రఘురామ్ రైలు దిగి సిగరెట్ పేకెట్ కోసం లెదర్ బాగ్ సైడ్ పాకెట్‌లో చెయ్యి పెట్టాడు. సిగరెట్ పేకెట్‌తోపాటు ఒక టికెట్ కూడా చేతికి తగిలింది. బయటికి తీసి చూశాడు. ఓ.. ఔను..గుర్తొచ్చింది. తను హడావిడిలో సిగరెట్ పేకెట్‌తో పాటు టికెట్ కూడా బాగ్‌లో పడేశాడు. అయితే, సోమయ్య నన్ను సేవ్ చెయ్యడానికే తన టికెట్ యిచ్చేశాడా? అతనికెంతో గిల్టీగా అనిపించింది.

ఈ స్టేషన్‌లో తనెక్కిన బోగీ నుంచి యింకెవరూ దిగలేదు. ఈ టికెట్ తనదే. అతని టికట్టే తనకిచ్చాడు. టి.సి. కనుక అతన్ని టికెట్ అడిగి వుంటే ఏమయ్యేది? టి.సి. తెలిసినవాడేనన్న ధీమాతోనే యిచ్చివుంటాడు. ఎక్కడైనా కన్పిస్తే డేమో మరోసారి థాంక్స్ చెప్పాలి అనుకుని చూడగా గేటు దగ్గర ఎవరితోనో మాట్లాడుతూ సోమయ్య కన్పించాడు.

రఘురామ్ గేటు దగ్గరకు వచ్చేసరికి సోమయ్య రోడ్డు దాటి ఎటువైపో వెళ్ళిపోయాడు. గేటు దగ్గర వున్న వ్యక్తితో ''సోమయ్య మీకు తెల్సా? ఎక్క

డుంటాడు?'' అడిగాడు రఘురామ్.

అతను నవ్వుతూ చెప్పి, ''ఆయన మీ దొరక డండి. ఎన్ని వ్యవహారాలు? ఈ చుట్టు పక్కల గ్రామాల్లో ఎక్కడ ఆపద వుంటే అక్కడ ఆయ వుంటాడు. ఈ పక్కనే ఒక పల్లెటూరి పాకలకి నిప్పంటుకుందని తెలిసి అతనికి చెప్పా , పరిగె త్తాడు'' అన్నాడతను.

రఘురామ్‌కి సోమయ్య గురించి తె సుకోవా లని కుతూహలం కలిగింది. ''ఓహో సమాజ సేవన్నమాట. మీరు అతని బంధువు ? మరి అతను చూస్తే సాధారణంగా వున్నాడు ఇ ల్రలెలా? టౌన్లకు, సిటీలకు వెళ్ళి చందాలు కలెక్ట్ స్తాడా?'' అడిగాడు.

'నే పనిచేస్తున్న స్కూల్లోనే అతని పి లు చదు వుతున్నారు. అంచేత నాకన్ని విషయాల తెలుసు. అతనికి కొద్దిగా పొలం, తోట వున్నాయి. కూరగా యలు పండిస్తాడు, డైరీకి పాలు అమ్ముతాడు. మీర నుకున్నట్టు చందాలకి కాదండి టౌన్‌కి వెళ్ళేది. ఎన్నడూ మరొకరి ముందు చెయ్యి చాచి ఎరుగడు. జీవనోపాధికి ప్రకృతిమీద ఆధారపడుతూ, వున్నం తలో ఇతరులకు చేతనైనంత చేయూతనిస్తున్న సోమయ్యని చూసి లక్షలు సంపాదిస్తూ జల్సాలకు దుర్వినియోగం చేస్తున్నవాళ్ళు కాలాన్నీ, డబ్బునీ ఎలా సద్వినియోగం చేయవచ్చో నేర్చుకోవాలి. రాజమండ్రిలో వున్న వృద్ధాశ్రమానికి అప్పుడపుడు బస్తాడు బియ్యం, కూరలు, చిరుతిళ్ళు తీసుకెళ్ళి ఇస్తుంటాడు'' అన్నాడతను.


''రాజమండ్రిలో వృద్ధాశ్రమమా? అంటే..?''

అతను చెప్పిన పేరు విని ఛెళ్ళున చెంపమీద కొట్టినట్టయింది రఘురామ్‌కి. అది..అది.. తన అత్తగారుంటున్న ఆశ్రమమే. ఆమెకు తన భార్య ఒక్కతే సంతానం. భర్తపోయినప్పటి నుంచీ ఒంట రిగా వుంటోందని తెల్సి కూడా తను ఏం పట్టించు కోలేదు. పొద్దున్న తను వెళ్ళినప్పుడు 'పిల్లలకి తీసు కెళ్ళండి' అంటూ మామిడి తాండ్ర యిచ్చింది. 'ఎప్పుడైనా ఎవరికైనా నేను యిచ్చింది ఏముంది? ఎప్పుడూ నేను తీసుకోవడమేగానీ యిచ్చింది ఏముంది?' అనుకున్నాడు సిగ్గుగా.

''సారూ! ఇదేనేటండి మీ టిక్కెట్టు నా చెప్పు కింద వుందండి'' , 'మే ఐ హెల్ప్ యూ' అనే అర్థం స్ఫురించేలా చూస్తూ సోమయ్య అన్నమాట గుర్తొచ్చి ఛెళ్ళున మనసుకి తగిలింది.

**-గోళ్ళమూడి పద్మజ (హైదరాబాద్)**

# ఇద్దరూ ఇద్దరే!



**శివరాం గొంతు ఎండిపోతోంది. అది ఎండాకాలం కాబట్టి దప్పికతో గొంతు ఎండిపోతున్నదని మీరు అను కుంటే మాత్రం పప్పులో కాలేసినట్లే! ఏ కాలమైనా అతని దాహం మాత్రం అంతులేనిది. సాయంత్రం అయ్యేటప్ప టికి క్వార్టరు బాటిల్ విస్కీ గొంతులో పోసుకోనిదే అతని మనసు శాంతిం చదు. రాత్రికి నిద్ర పట్టదు.**

సాయంత్రం ఆరు దాటింది. నాలు పిడచక ట్టుకొని పోతున్నది. జేబులో చూస్తే పైసా లేదు. నెలాఖరు రోజులు. ఏం చెయ్యాలో తోచక కాలుగాలిన పిల్లిలా రోడ్డుమీద తిరుగుతున్నాడు శివరాం. కళ్ళూ, కాళ్లూ బార్ వైపు లాగుతుంటే ఖాళీ జేబు మాత్రం వెక్కిరిస్తూ వెగ్గుతున్నది. ఇంతలో రోడ్డుమీద నడిచి వస్తున్న రంగారావు పడ్డాడు శివరాం దృష్టిలో. 'దొరికాడు వెధవ! రోజుకి పది గంటలు పేకాటలోనే గడుపుతూ వుంటాడు. వీడి జేబులో ఎప్పుడూ ఎంతో కొంత డబ్బు వుంటుంది. కాని అడిగితే ఇవ్వడు. అంతా ఊడగొట్టి పంపించారని ఏడుస్తూ చెప్తాడు. కాబట్టి అడిగి లాభం లేదు. ఏదో ఒక ఉపాయంతో లాగించాలి' అనుకుంటూ రంగారావుకు ఎదురువె ళ్ళాడు శివరాం.

ఎదురువస్తున్న శివరాంని చూడగానే పోయిన ప్రాణం లేచివచ్చినట్లనిపించింది రంగారావుకు. పేకాటలో సర్వమంగళం పాడించుకొని వస్తు న్నాడు రంగారావు. మళ్ళీ కూర్చోవాలంటే చేతిలో డబ్బుల్లేవు. పోయిన డబ్బంతా తిరిగి సంపాదించుకొని వచ్చెయ్యాలి. ఇందుగ్గాను ఎవరు తగులుతారా, ఓ యాభై అప్పు అడుగుదాం అను కుంటూ వస్తున్నాడు రంగారావు హుషారుగా.

'ఈ శివరాంగాడి దగ్గర పగలంతా ఏమోకాని, సాయంత్రం అయేటప్పటికి మాత్రం విస్కీ నీళ్ళ కోసం డబ్బులు ఖచ్చితంగా ఉంటాయి. కానీ అడి గితే చచ్చి గిట్టినా ఇచ్చే రకం గాదు. ఎలాగైనా ఓ యాభై లాగించేసి, పోయిన డబ్బు సంపాదించి వీడికో క్వార్టర్ బాటిల్ కొట్టించేస్తే సరిపోతుంది' అని మనసులో అనుకున్నాడు రంగారావు.

''హల్లో రంగారావ్! కులాసానా? చాలా రోజు లకు కనిపిస్తున్నావు?'' అంటూ శివరాం చేతులు చాచి రంగారావును వాటేసుకున్నాడు.

మరుక్షణంలోనే తన మనసులో ఆలోచించు కున్న ఉపాయాన్ని ఆచరణలో పెట్టాడు. శివరాం చేతులు రంగారావు జేబుల్లోకి వెళ్ళి ఖాళీగా తిరిగి వచ్చాయి. ఐడియా ఫెయిల్ అయినందుకు ముఖం చిట్లించుకున్నాడు. కానీ శివరాంకి తెలీదు, తనకొచ్చిన ఆలోచనే తన మిత్రుడికీ వచ్చిందని. అతని చేతులూ తన జేబుల్లోకి వెళ్ళి వచ్చాయని!

ఇద్దరూ ముఖాలు చిట్లించుకుని 'వెధవ పీనుగ! జేబులో పైసా లేకుండా రోడ్డుమీద ఎందుకు తిరుగుతున్నట్లో' అని మనసులో అను కుంటూ చెరోదారి పట్టారు.

**-బద్దిగం పాండురంగారెడ్డి (జగిత్యాల)**